జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 18-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 127 పేజీలు: 8 వెల : రూ.7

# నందివాడ బాలయోగి ఆశ్రమంలో.. చోరీ



* రూ 8 లక్షలు విలువచేసే వెండి, బంగారు ఆభరణాలు చోరీ * క్లూస్ టీం విచారణ * జిల్లాలో తరచూ ఆలయాల్లో దొంగతనాలు * ఆందోళనలో ఆలయ అర్చకులు

**పొందూరు, సెప్టెంబరు 17(వార్త):** జిల్లాలో ఇటీవల ఆలయాలలో దొంగతనాలు పెరిగిపోతున్నాయి. భక్తులు సమర్పించిన వెండి, బంగారు కానుకలు, హుండీలను ఎత్తుకెళుతున్నారు. పొందూరు మండలం నందివాడ ఆశ్రమంలోని ఆలయంలోను చోరీ జరిగింది. సుమారు 8 కేజీల వెండి ఆభరణాలు, రెండు తులాలకు పైగా బంగారు ఆభరణాలు దొంగతనానికి గురయ్యాయి. హుండీలోను లక్షల రూపాయల కానుకలు చోరీకి గురయ్యాయని బాలయోగి ఆశ్రమ కమిటీ సభ్యులు తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు పొందూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వి.సత్యనారాయణ సిబ్బందితో కలిసి ఆశ్రమానికి చేరుకుని చోరీ జరిగిన తీరుపై ఆరా తీశారు. క్లూస్ టీఎం సభ్యులు కూడా వచ్చి ఆలయ పరిసరాలను తనిఖీ చేశారు. ఆశ్రమంలో తలుపులు, ఇతర వస్తువులపై ఉన్న వేలిముద్రలను సేకరించింది.

## పూజారులు అప్రమత్తంగా ఉండండి: సీఐ విజయ్ కుమార్

**టెక్కలి, సెప్టెంబర్ 17(వార్త):** ఇటీవల కాలంలో తరచూ దేవాలయాల్లో చోరీలు జరుగుతున్న నేపథ్యంలో పూజారులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సీఐ ఎ.విజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం దేవాలయాలకు సంబంధించి పూజారులు, ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దేవాలయాల్లో విలువైన ఆభరణాలు ఉంచకుండా జాగ్రత్త పడాలన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులపై అనుమానం ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే ఎవరైనా ఊర్లు తీర్థయాత్రలకు వెళ్ళేటప్పుడు ముందుగా పోలీసు వాళ్లకి తెలియజేయాలని, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం కెమెరా సంబంధించి రిక్వెస్టను ముందుగా పంపి వాటి అమర్చుకోవాలని తెలిపారు. నేరాలు తగ్గేదిశగా పోలీసులకు ప్రజలు సహకరించాలని సీఐ కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.



# సిక్కోలు నుంచే శ్రీకారం చుడదాం

* దేశాన్ని స్వచ్ఛత వైపు నడిపిద్దాం * ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి * కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు * పార్కులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్17(వార్త):** మన భారతదేశాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలి.. అందుకు శ్రీకాకుళం నుంచే శ్రీకారం చుట్టాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో కేంద్ర మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలసి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు అని ఆయన అడుగుజాడలలో భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రధాని ప్రారంభించారన్నారు. దేశమంతా పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో 14రోజులు పాటు స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం "స్వచ్ఛతా హీ సేవ" కార్యక్రమము అక్టోబరు 1 వరకూ ఉంటుందన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువతీ యువకులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్స్, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్పంచుకున్నట్టయితే స్వచ్ఛ శ్రీకాకుళం జిల్లాగా మారుతుందని చెప్పారు. శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ పారిశుధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందరి సహకారంతోనే అది సుసాధ్యమన్నారు. అనంతరం హెచ్‌బీ కాలనీ వెనుక వైపు ఉన్న పార్కులో స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాదరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.బి.మీనాక్షి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవరావు, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.







## ఘనంగా ప్రధాని మోదీ
# జన్మదినోత్సవం

* సిక్కోలులో బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు * మోదీ ఆరోగ్యంగా ఉండాలని ఆలయాల్లో పూజలు * శివాలయంలో స్వచ్ఛత కార్యక్రమం * రెడ్‌క్రాస్‌లో రక్తదానం * పీఎం ఆవాస్ యోజన లబ్ధిదారులకు ఇంటి తాళం పంపిణీ



**శ్రీకాకుళం, సెప్టెంబరు 17 (వార్త):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని మంగళవారం శ్రీకాకుళం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. బలగ మెట్టు వద్ద ఉన్న శివాలయంలో మోదీ ఆరోగ్యంగా ఉండాలని పూజలు చేశారు. అలాగే ఆలయం ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం చేపట్టారు. శ్రీకాకుళం నగరంలోని రెడ్‌క్రాస్ సొసైటీ ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే బీజేపీ శ్రేణులు రక్తదానం చేసి ప్రధాని మోదీపై అభిమానం చాటుకున్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు రక్తదాతలకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. యువమోర్చా విభాగం అధ్యక్షుడు బూరె నరేంద్ర చక్రవర్తిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పూడి తిరుపతిరావు, పైడి వేణుగోపాలం, అట్టాడ రవిబాబ్జీ, చల్లా వేంకటేశ్వరరావు, బూరె నరేంద్ర చక్రవర్తి, గొలివి కరుణాకర్ రావు, పేడాడ సూర్యకుమారి, రావాడ పురుషోత్తం, సిరిపురం తేజేశ్వరరావు, పైడి రాజారావు, బైపల్లి రాజేశ్వరి, గుజ్జల రాజు వెంకట్, గురుగు బెల్లిరాజు రాజేంద్ర, మదన్, అప్పలరాజు, పి.చల్లయ్య, గోపీ స్టార్, పి.విజయ్ కుమార్, లక్ష్మీనారాయణ, చిట్టి తౌడు, మూకల్ల లక్ష్మీనారాయణ, రమణ, కృష్ణారావు, రెడ్‌క్రాస్ చైర్మన్ పి జగన్మోహన్, పెంకి చైతన్య పాల్గొన్నారు.

## నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



వంగర, సెప్టెంబరు 17(వార్త): వంగర వివేక్ మాస్టర్ మైండ్ హైస్కూల్లో గురువారం నిర్వహించనున్న నేత్ర వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సాదం వెంకటరమణ కోరారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు శంకర్ ఫౌండేషన్, విశాఖపట్నం వారితో తమ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, విజయ నగరం వారి సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నా మన్నారు.

శిబిరానికి హాజరయ్యే రోగులు వారి ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, బ్యాంకు పాస్ బుక్ తప్పనిసరిగా తీసుకు రావాలని ఆయన సూచించారు.

# గరం..గరం..!

- సమస్యలపై అధికారులను నిలదీసిన సభ్యులు
- అలక్ష్యంపై ఆగ్రహం
- వాడీవేడిగా పలాస మండల సమావేశం

పలాస, సెప్టెంబరు 17(వార్త): మండలంలోని ప్రజా సమస్యలపై అధికారులను సభ్యులు నిలదీశారు. మంగళవారం పలాస ఎంపీపీ ప్రవీణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉంగ సాయి మాట్లాడుతూ అధికారులు గ్రామాల అభివృద్ధి పనులకు సంబంధించి సర్పంచ్‌లను కలవకపోవడం అన్యాయమన్నారు. ఎంపీపీ గ్రామానికి వచ్చిన అధికారులు ఆమెను కూడా కలవకుండా వారికి నచ్చిన వారిని కలుస్తుండడం దురదృష్టకరమన్నారు. ప్రత్యేకఆహ్వానితుడు సాయి మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహకల్ప లబ్ధిదారులకు సంబంధించి హౌసింగ్ అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎలాంటి పక్షపాతం లేదని హౌసింగ్ అధికారి సమాధానమిచ్చారు. సర్పంచ్ కె.శిరీష మాట్లాడుతూ వీరభద్రపురంలో విద్యుత్ అంతరాయంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విద్యుత్ ఏఈ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేశానని ఏఈ తెలిపారు. బొడ్డపాడు హౌసింగ్ కాలనీ లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని, వారికి న్యాయం చేయాలని ఆ సర్పంచ్ మదన్ కోరారు. హౌసింగ్ అధికారి సమాధానం స్తూ హైకోర్టులో కేసు ఉందని, దీంతో పనులు మధ్యలో నిలిచిపోయాయని తెలిపారు. ఇంతవరకు జరిగిన పనులకు బిల్లులు చెల్లించామన్నారు.

**ఎమ్మెల్యేకు ధన్యవాదాలు..**

వంశధార ఎడమ కాలువ నుంచి సాగునీరందిస్తానని గత మండల సమావేశంలో ఎమ్మెల్యే శిరీష హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకున్నందుకు ఆమెకు మండల ప్రత్యేక ఆహ్వానితుడు సాయికుమార్ ధన్యవాదాలు తెలిపారు.

సమావేశంలో ఎంపీడీవో రమేష్‌నాయుడు, ఈవోపీఆర్‌డీ వైకుంఠరావు, ఐసీడీఎస్ అధికారిణి కె.లావణ్య, వెలుగు ఏపీవో మల్లేశ్వర రావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.






మండల సమావేశంలో అధికారుల తీరుపై మాట్లాడుతున్న ప్రత్యేక ఆహ్వానితుడు సాయికుమార్, హాజరైన సభ్యులు, అధికారులు

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం



మెళియాపుట్టి, సెప్టెంబరు 17(వార్త): పర్యావరణ పరిరక్షణ పెంపొందించే దశగా ప్రతి ఒక్కరం కృషి చేద్దామని సెంచూరియన్ యూనివర్సిటీ వ్యవసాయ పట్టభద్ర విద్యార్థినులు ప్రజలు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం వారు పర్యావరణ పరిరక్షణ అంశంపై విద్యార్థులకు అనేక అంశాలపై అవగాహన కల్పించారు. రోజురోజుకి ఉష్ణోగ్రతలు పెరగడానికి మొక్కలు తరిగిపోతుండటమే కారణమని, దీనికి మొక్కలు నాటడం ఒక్కటే పరిష్కారమన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మొక్కలు పెంచడంతో వాతావరణ సమతుల్యతతో భవిష్యత్ తరాల వారికి మేలు చేసే వారమవుతామన్నారు. కార్యక్రమంలో సెంచూరియన్ యూనివర్సిటీ వ్యవసాయ శాఖ పట్టభద్ర విద్యార్థినిలు సత్యశ్రీ, నవ్య, సంజన, రోహిత, ప్రధానోపాధ్యాయులు ఎ.గణపతిరావు, పీడీ కె.మురళీమోహన్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గణనాథునికి 108 నైవేద్యాలు



పోలాకి, సెప్టెంబరు 17(వార్త): బెలమర గ్రామంలో వినాయ చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గణనాథుడికి 108 రకాల ప్రసాదాలను నివేదించారు. కమిటీ సభ్యుల సమక్షంలో పూజలు నిర్వహించారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య



నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త): నరసన్నపేటలోని కలివరంపేట వీధికి చెందిన నాగరాజు (32) తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. ఓ ఫైనాన్స్ వ్యాపారి వద్ద కలెక్షన్ ఏజెంట్‌గా పనిచేస్తున్న నాగరాజు కొంత మొత్తంలో అప్పు చేసినట్టు సమాచారం. అప్పు తీర్చలేమోననే మానసిక సంఘ ర్షణతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆయన తండ్రి లక్ష్మణరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వీవోఏల అక్రమ తొలగింపు, వేధింపులు తగవు



కొత్తూరు, సెప్టెంబరు 17(వార్త): వసప పంచాయతీలో వీవోఏల అక్రమ తొలగింపు, వేధింపులు ఆపాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఎర్రయ్య, కొత్తూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీను, పి.బాలమణి డిమాండ్ చేశారు. మంగళవారం వసప గ్రామ సామాజిక భవనంలో జరిగిన వీవోఏల మండల స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. వీవోఏలకు మార్చి నుంచి వేతనాలు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. గొట్టిపల్లి గ్రామ పంచాయతీ వీవోఏను విధుల్లోకి రావద్దని చెప్పడం దుర్మార్గమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

సమావేశంలో మణి, సోమేష్, పుష్పవతి, ప్రేమకుమారి, లక్ష్మి, బెనర్జీ, చందు పాల్గొన్నారు.

## క్రీడలతో పోటీతత్వం



పోలాకి, సెప్టెంబరు 17(వార్త): క్రీడలతోనే విద్యార్థుల్లో పోటీతత్వం అలవడుతుందని ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ తెలిపారు. మబగాంలో ఇటీవల జరిగిన మండల స్థాయి పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారని చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను మంగళవారం ఆమె అభినందించారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి



నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త): నరసన్నపేటలో ఆదివిరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలు స్వర్ణకార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. కమిటీ ప్రతినిధి తాలభక్తుల గోవిందరావు మాట్లాడుతూ బండివీధి స్వర్ణకార భవనంలో ఈనెల 20వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతా యని చెప్పారు. తెలగవీధిలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో 22వ తేదీ వరకు నిర్వహిస్తామని కమిటీ ప్రతినిధి అప్పలస్వామి తెలిపారు.

## పెట్టుబడి సాయం అందించాలి



జలుమూరు, సెప్టెంబరు 17(వార్త) : అన్నదాత పెట్టుబడి సాయం రూ.20 వేలు వెంటనే అందించాలని కౌలు రైతుల సంఘం మండల అధ్యక్షుడు కొండయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసి సత్వరమే పూర్తి చేయాలన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# శ్రీముఖలింగ ఆలయం శుభ్రం

జలుమూరు, సెప్టెంబరు 17(వార్త) : స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శ్రీముఖలింగంలోని ఆలయాన్ని అర్చకులు, సిబ్బంది కలిసి మంగళ వారం శుభ్రం చేశారు. దేవాలయం బయట, లోపల ఎక్కడా చెత్త లేకుండా తొల గించారు. పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలమని అర్చకులు చెప్పారు. అందరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.



## నడగాం విద్యార్థులకు నేత్ర పరీక్షలు



నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త) : నడగాం పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేపట్టామని ఉర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంటి డాక్టర్ వి. బాల గంగాధర్‌రాజు తెలిపారు. 55 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఐదుగురికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. వీరికి ఉచితంగా కళ్ల జోళ్లు అందిస్తామన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి



ఆమదాలవలస, సెప్టెంబరు 17(వార్త): పల్లెలు దేశానికి పట్టుకొమ్మ లని, వాటి అభివృద్ధికి అధికార యం త్రాంగం, ప్రభుత్వం సహాయ సహకా రాలు అందించాలని తొగరాం పంచా యతీ సర్పంచ్ తమ్మినేని వాణీ సీతా రాం కోరారు. మంగళవారం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. స్థానిక సుప రిపాలన ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ సందర్భంగా పలు వర్గా లకు చెందిన ప్రజలు, సమస్యల పై అధికారులకు వినతి పత్రాలు అందజే శారు. వీటిని పరిష్కరించే దిశగా అధి కారులు చొరవ చూపాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో తమ్మినేని వేణు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అధికా రులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయరూ..!



నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త) : బాలసీమ నుంచి బసివలస, రెడ్డికిపేట మీదుగా నరసన్నపేటకు వచ్చే రోడ్డు గోతులమయంగా ఉంది. 20 గ్రామాల ప్రజల లకు ఈ రహదారే ప్రధానం. కనీసం మరమ్మతులు కూడా లేకపోవడంతో ఆయా గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని వారు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

## పీడీకి సత్కారం

నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త) : నరసన్నపేట ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థిని దివ్యధాత్రి ఎస్‌ఏఐ వాలీబాల్ శిక్షణకు ఎంపికైనట్లు హెచ్‌ఎం పైడి వెంకట్రావు తెలిపారు. అండర్-14లో ఏడుగురు, అండర్-19లో మరొకరు సెలెక్ట్ అయినట్లు చెప్పారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు కోల భవాని ఎంపికయ్యారన్నారు. ఆ విద్యార్థు లకు శిక్షణ ఇచ్చిన పీడీ గణపతిరావును నరసన్నపేట ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు మంగళవారం సత్కరించారు.



# 'విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి'





నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త): నులిపురుగుల నివారణ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ అధికారిణి నాగమణి సూచించారు. నరసన్నపేట పెద్దపేట వీధిలోని అంగ న్వాడీ కేంద్రంలో చిన్నారులకు మంగ ళవారం అల్బెండజోల్ మాత్రలను అందించారు. పిల్లలు తప్పనిసరిగా వీటిని వేసుకునేలా చూడాలని కార్యకర్త లకు ఆమె సూచించారు. కార్యక్ర మంలో హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ్ పాల్గొన్నారు.

**పోలాకి:** పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి డాక్టర్ నల్లి రవికుమార్ ఆధ్వ ర్యంలో అల్బెండజోల్-400మిల్లీగ్రా ముల మాత్రలు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, నర్సింగ్, బీఈడీ, పాలిటెక్నికల్ కాలేజీలు, అంగ న్వాడీ సెంటర్లలో ఉచితంగా అందిం చామన్నారు.

**పలాస:** బొడ్డుపాడు ఉన్నత పాఠ శాలలో జాతీయ నులిపురుగుల నిర్మూ లన కార్యక్రమం మంగళవారం జరి గింది. కూటమి నాయకులు కిక్కర ఢిల్లీరావు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్‌ని అంధకారంలోకి నెట్టకండి

**-ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి హితవు**

**-సీబీఎస్ఈ విధానం కొనసాగించాలని వినతి**

కొత్తూరు, సెప్టెంబరు 17(వార్త): విద్యార్థుల భవిష్యత్‌ని అంధకారంలోకి నెట్టవద్దని ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. మంగళవారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. ప్రభు త్వ పాఠశాలల్లో సీబీఎస్ఈ విధానం రద్దుపై ప్రభుత్వం పునరాలోచన చేయా లని ఆమె విన్నవించారు. పేద కుటుం బాల అభ్యున్నతికే వైస్సార్సీపీ ప్రభుత్వం ఈ విధానాన్ని పిల్లలకు అందుబాటు లోకి తెచ్చిందన్నారు. జగన్ మీద అక్క సుతో చంద్రబాబు సర్కార్ ఇటువంటి నిర్ణయం తీసుకోవడం తగదని హితవు పలికారు.

ముఖ్యమంత్రిగా చంద్ర బాబు, విద్యాశాఖ మంత్రిగా లోకేష్ తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళ్తున్నారని విమ ర్శించారు.



# దాసరి ఖగేశ్వరరావుకు ఘన నివాళి



మందస, సెప్టెంబరు 17 (వార్త): మందస మాజీ సర్పంచ్ దాసరి ఖగేశ్వ రరావు వర్థంతి మందసలోని యాదవ్ భవన్‌లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజల హృదయాలను గెలుచుకున్న ప్రజానేత ఖగేశ్వరరావు అని కొనియా డారు. కింజరాపు, గౌతు కుటుంబ సభ్యుడిగా మెలిగారని, మజ్జి శారద, జుత్తు జగన్నాయకులకు అండగా నిల బడ్డారన్నారు. ఆయన ఎప్పటికీ ప్రజల మదిలో సజీవంగా నిలిచే ఉంటార న్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని వాపోయారు. ఆయన అనేక పదవులు నిర్వహించి వాటికి గుర్తింపు తీసుకొచ్చా రన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. కార్యక్రమంలో యాదవ సంఘం మందస మండల అధ్యక్షుడు మద్దిల రామారావు, తెలుగుదేశం నాయకుడు దాసరి తాతారావు, యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు మట్ట ఆనందరావు, యువజన నాయకుడు మామిడి సోమే ష్‌యాదవ్, సదాశివుని ప్రకాష్, పొందర దుదిష్టి పాత్రో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు





కొత్తూరు, సెప్టెంబరు 17 (వార్త ) : ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుక లను కొత్తూరులో మంగళవారం పాతప ట్నం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి సలాన శరత్‌కుమార్ డెంటల్ హాస్పి టల్ ఆవరణలో, నాలుగు రోడ్ల కూడ లిలో కూటమి నాయకుల నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. కొత్తూరు మండల వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాద్ రావు, పంచాయతీ సర్పంచ్ పడాల కృష్ణవేణి, కూటమి నాయకు లందరూ కలిసి కేక్‌ని కట్ చేశారు. అనంతరం మహిళలతో మానవహారం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో పడాల లక్ష్మణరావు, టొంపల తిరు పతిరావు, లోతుగడ్డ తాతబాబు, ఎల్ జనార్దన్, బీజేపీ నాయకులు ప్రసాద్, పెద్దిన అమర్‌నాథ్, వెంకటకృష్ణ, కార్య కర్తలు పాల్గొన్నారు.

**మందస:** ప్రధానమంత్రి మోదీ జన్మదినం సందర్భంగా హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, రొట్టెలను భారతీయ జనతాపార్టీ నాయ కులు పంపిణీ చేశారు. అంతకు ముందు కేక్ కట్ చేసి, మిఠాయిలను పంచి పెట్టారు.

కార్యక్రమంలో ఓబీసీ జోనల్ ఇన్‌చార్జి రౌతు చిరంజీవరావు, ప్రధాన మన్మథరావు, డొక్కరి పున్నయ్య, మండల ప్రధాన కార్యదర్శి దేవానంద్ పట్నాయిక్ పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## వినాయకచవితి మహోత్సవాల్లో ధర్మాన తేజ

సారవకోట, సెప్టెంబరు 17(వార్త): అన్నుపురం గ్రామంలో మంగళవారం జరిగిన వరసిద్ధి వినాయకచవితి మహోత్సవాలకు ఏపీ తెలుగు దేశం పార్టీ బీసీ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్ విచ్చేశారు. ప్రత్యేక పూజలు జరిపారు. అన్నదానంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

ఆయన వెంట సర్పంచ్ తాడేలా భీమారావు, వెంకటాపురం సర్పంచ్ కొర్ను హేమంత్, మండల తెలుగుదేశం పార్టీ నాయ కులు ఇసై నాగరాజు, దువ్వారి జయరాం,ఇసై హేమ సుందర్ తదితరులు ఉన్నారు.






## అవగాహన ర్యాలీ

మెళియాపుట్టి, సెప్టెంబరు 17(వార్త) : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై మెళియాపుట్టి మండలంలోని పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు మంగళవారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని పారిశుధ్యం పాటించాలని, పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట, సెప్టెంబరు 17 (వార్త): పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన నరసన్నపేటలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మొక్కలు విరివిగా పెంచాలని సూచించారు. అనంతరం మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. పంచాయతీ నుంచి స్థానిక కాలేజీరోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదనరావు, తహసీల్దార్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ద్రాక్షయని, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, ఊణ్ణ పెద్దబాబు, రాజేశ్వరి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కింజరాపు రామారావు, వార్డు సభ్యులు బోయిన సతీష్, గొలివి రామారావు, బత్కాల గోపి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పీస కృష్ణ,షేక్ మదీనా, వారణాసి రమేష్, మహిళ సెక్రటరీ పూచ్చల కల్పన, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వాడవాడలా స్వచ్ఛతహీ సేవ




## మరుగుదొడ్లను వినియోగించండి

నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త) : బొరిగివలస గ్రామంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం మంగళవారం చేపట్టారు. సర్పంచ్ బగ్గ రమణయ్య, తెలుగు యువత మండల అధ్యక్షుడు తంగి తారక్ అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సంద˘ర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టడమే గాకుండా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.





మందస, సెప్టెంబరు 17 (వార్త): మందసలో మంగళవారం స్వచ్ఛతహీ సేవా కార్యక్రమం జరిగింది. మెయిన్ రోడ్‌లో ఈ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.తిరుమలరావు, ఈవోపీఆర్డీ అరసాడ రఘుపతిరావు, ఏవో బి.రుశ్వేశ్వరరావు, మందస ఈవో బి.నవీన్‌కుమార్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలాకి, సెప్టెంబరు 17(వార్త) : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని టీడీపీ పోలాకి మండల అధ్యక్షుడు వెంకట అప్పలనాయుడు తెలిపారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను సంరక్షించుకోవాలని అధికారులు సూచించారు.




## అధికారుల శ్రమదానం

నరసన్నపేట, సెప్టెంబరు 17(వార్త) : గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ప్రజలు చూసుకోవాలని అధికారులు కోరారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట పంచాయతీ కల్యాణ మండపం వద్ద అధికారులు శ్రమదానం చేసి వ్యర్థాలను తొలగించారు. ఎంపీడీవో మధుసూదనరావు, తహసీల్దార్ సత్యనారాయణ, పంచాయతీ ఈవో ద్రాక్షాయిని పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వ్యర్థాలను తొలగించాలని వారు కోరారు.



## బద్రి గ్రామంలో

సారవకోట, సెప్టెంబరు 17(వార్త) : బద్రి గ్రామంలో మంగళవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి మురళి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, స్కూల్ పిల్లలు, మండల సభ్యులు, ప్రజా ప్రతినిధులతో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంపై అవగాహన కల్పించారు.

కొత్తూరు, సెప్టెంబరు 17(వార్త): కొత్తూరులో మంగళవారం సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్ర మాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీకాకుళం రోడ్‌లో పాత తహ సీల్దార్ కార్యాలయానికి వెళ్లే రహదారిలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు.. కొత్తూరులో పారిశుధ్య పనులు, మారథాన్లు, సైక్లోథాన్లు, మానవ హారాలు, మొక్కల పెంపకం, గ్రామ సుందరీకరణ పనులు చేపట్టాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కొత్తూరు మండల ఈవో పీఆర్డీ బసవ రాంబాబు పాల్గొన్నారు.





[illegible] 532001 [illegible] 9963063761, 9160000247, [illegible]:016413

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



# విద్యాబోధనలు మెరుగుపరిచేందుకే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

**హిరమండలం, సెప్టెంబరు 17(వార్త):** విద్యాబోధనలు మరింత మెరుగుపరిచేందుకే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ కె.రాంబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సబ్జెక్ట్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఎంఈవో మాట్లాడుతూ పాఠ్యాంశాల బోధనలో ఉపాధ్యాయుడు మరింత నిష్ణాతులు కావాలన్నారు. ప్రతీ పాఠశాలలో బోధనా సామర్థ్యాలను పెరగాలన్నారు. విద్యార్థి మనుగడ కోసం సాగే పోరాటంలో ప్రతీ ఉపాధ్యాయుడు ముందుకు సాగాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో శిక్షణ పొందిన నైపుణ్యాలను విద్యార్థులకు అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్‌పర్సన్‌లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**హిరమండలం, సెప్టెంబరు 17 (వార్త):** స్వచ్ఛత గ్రామాలుగా తీర్చి దిద్దటం ప్రతీ ఒక్కరి బాధ్యతని ఎంపీడీఓ బి.శైలజ సూచించారు. మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్టీసి బస్ స్టేషన్ ఆవరణలో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడి పుట్టిన రోజు పురస్కరించుకుని దేశానికి మంచి సేవలు అందజేస్తున్న రీతిలో మన గ్రామాన్ని స్వచ్ఛత పాటించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దేశమంతా పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి కార్యక్రమాలు నిర్వహించటం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఈఓ వి.శ్రీరామచంద్రమూర్తి, సంబంధిత అధికారులు, ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.






## సనపల ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవ

**ఆమదాలవలస, సెప్టెంబరు17(వార్త):** సర్పంచ్ ప్రతినిధి సనపల అప్పలనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం కొర్లకోట పంచాయతీలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల నుండి నుంచి విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. అనంతరం మానవ హారంగా వీధుల్లో తిరుగుతూ గ్రామస్తులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా గ్రామాలు స్వచ్ఛంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసి అన్నెపు భాస్కరరావు, ఈఓపీఆర్డీ గోవిందరావు, ఏపియం పైడి కూర్మారావు, పంచాయతీ కార్యదర్శి సాగర్‌తో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, వెలుగు, ఐసిడిఎస్, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవతో పంచాయతీలకు మహర్దశ

**బూర్జ, సెప్టెంబరు 17 (వార్త):** కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమంతో పంచాయతీలకు మహర్దశ కలుగనుందని బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు పేర్కొన్నారు. మంగళవారం ఓ.వి.పేట పంచాయితీ సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ స్థాయిలో, అధికారులు, పాలకులు, సామాజిక వేత్తలు, యువత, ప్రజలు అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛత, పరిశుభ్రత, తాగునీటి వనరుల అభివృద్ధి చేపట్టేవిధంగా కార్యక్రమం రూపొందించడం అభినందనీయమన్నారు. స్థానిక సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ మాట్లాడుతూ గ్రామపంచాయితీలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు అన్నివిధాలా చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామంలో పిచ్చిమొక్కలు తొలగించి, బ్లీచింగ్ వేయడం చేపడతామన్నారు. కార్యక్రమంలో భాగంగా కళింగ సంక్షేమ సేవా సంఘం జాతీయ గౌరవ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత పాటిస్తే ప్రజారోగ్యం పరిరక్షించబడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, సామాజిక కార్యకర్త బి.వి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య మెరుగు ప్రజలందరి బాధ్యతగా పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక పంచాయితీ కార్యదర్శి ఉమకుమారి, సచివాలయం సిబ్బంది, గ్రామపంచాయితీ అధికారులు, ఆశావర్కర్లు, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.




# చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిత

*** పేద పిల్లల ఆశలను అడియాశలు చేస్తున్న కూటమి ప్రభుత్వం * జగన్మోహన్ రెడ్డి గారిపై అక్కసుతో ఇలాంటి దురాలోచనలు * మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**



**శ్రీకాకుళం, సెప్టెంబరు 17 (వార్త):** పేదవారి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమవుతాయన్న ఉద్దేశంతో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గతంతో విద్యారంగానికి అధిక ప్రాధాన్యమిచ్చిందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పిల్లలకు మనం ఇచ్చే ఆస్థి ఏదైనా ఉందంటే అది నాణ్యమైన విద్య మాత్రమేనని తెలిపారు. పేదరికం పోవాలంటే విద్యుత్తోనే సాధ్యమవుతుందని బలంగా నమ్మిన వైయస్ జగన్ తన పాలనలో విద్యాసంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. పాఠశాలలలో నాడు-నేడు కింద సకల సదుపాయాలు కల్పించిందని తెలిపారు. డిజిటల్ విద్యను అందుబాటులోకి తెచ్చి బైలంగ్విన్ విధానంలో పాఠ్యపుస్తకాలు ముద్రించిందన్నారు. కార్పొరేట్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు బోధించే సీబీఎస్ఈ సిలబస్‌ను సర్కారు బడుల్లో బోధించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం ఒక్కొక్కటిగా విద్యాసంస్కరణలను అటకెక్కిస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాలు దేశంలో ఎన్నో రాష్ట్రాలను ఆకర్షించిన విషయం తెలిసిందేనన్నానరు. నాడు-నేడు, ఇంగ్లీష్ మీడియం, సిబిఎస్ఈ, ఐబివైపు అడుగులు, టోఫెల్, సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్, తరగతి గదుల్లో ఆరో తరగతి నుంచి ఇంట్రాక్టివ్ ఫ్లాట్ పానల్స్, 8వ తరగతి వచ్చేసరికే ట్యాబుల పంపిణీ, విద్యా కానుక, రోజుకో మెనూతో గోరుముద్ద ఇలా పేద పిల్లల తలరాతన మార్చి చదువులను అందించడానికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను తీసుకువచ్చిందన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా రద్దు చేస్తూ వస్తున్నారని విమర్శించారు.

## చదువుల తల్లి శారదకు సన్మానం

**సోంపేట,సెప్టెంబర్ 17 (వార్త):** భిలాయి స్వర్ణాంధ్ర మా మంకినమ్మ ధామ్ పాలక కార్య నిర్వాహక బృందం, రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతులు మీదుగా రాష్ట్రీయ శిక్షక్ సమ్మాన్ పొందిన ఉపాధ్యాయిని కోడ శారదకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర మా మంకినమ్మ ధామ్ సంరక్షకుడు బర్రి జోగారావు మాట్లాడుతూ సుశ్రీ శారదమ్మ మన దేశ రాష్ట్రపతి చేతుల మీదగా రాష్ట్రీయ శిక్షక పురస్కారమును అందుకోవడం మన తెలుగు జాతీకే గర్వకారణమని తెలిపారు. కోవిడ్ సమయంలో తను యూట్యూబ్ ద్వారా చాలా మంది పిల్లలకు శిక్షణ కల్పించారన్నారు. గత ఏడాది ఛత్తీస్‌గడ్ గవర్నర్ చేతులు మీదుగా ఉత్తమ పురస్కారం అందుకుందని తెలిపారు. సోంపేట మండలం యర్రముక్కాం గ్రామ సమీపంలో నొల్లూరు గ్రామా నికి చెందిన కోడ గుమ్మడి దంపతుల కుమార్తె శారద విద్యాభ్యాసం బిలాయి ఛత్తీస్ గడ్ లో చేసి ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు సేవలందింస్తున్నారన్నారు. మత్స్యకారుల ముద్దు బిడ్డగా ఇంకా అనేక పురస్కారాలని పొందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. అవార్డు గ్రహీత శారదమ్మ మాట్లాడుతూ నా జీవితంలో రాష్ట్రపతి ద్వారా రాష్ట్రీయ శిక్షక పురస్కారం లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఛత్తీస్ గడ్ తెలుగు మహా సంఘం ఉపాధ్యక్షులు బిలాయి తెలుగు సమాజ్ అధ్యక్షులు, స్వర్ణాంధ్ర మా మంకినమ్మ ధామ్ సంరక్షకులు బర్రి జోగారావు, అధ్యక్షులు ఉప్పాడ గణపతి రావు, ఉప ప్రధాన కార్యదర్శి లండ కాళి దాస్, కోశాది కారి సింగుపల్లి లక్షిన్నారాయణ, సీనియర్ ఉపాధ్యక్షులు పిచ్చుక లింగరాజు, ఉపాధ్యక్షులు కొవిరి దానేష్ , కృష్ణ కుప్పం,కైలాస్ సిందే, కోడ గుమ్మడి, కోడ సావిత్రమ్మ పాల్గొన్నారు. వ్యాఖ్యాతగా లండ కాళి దాస్, వందనసమర్పణ ఉప్పాడ గణపతి చేశారు.



## నులిపురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ

**సంతబొమ్మాళి, సెప్టెంబర్17 (వార్త):** మండలంలో పలు పాఠ శాలలో విద్యార్థులకు నులి పురుగులు నిర్మూలన మాత్రలు మంగళ వారం పంపిణీ చేశారు. సంతబొమ్మాళి, నౌపడ, దండుగోపాలపురం, బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పాఠశాలల విద్యార్థులకు మాత్రలు మింగించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.





## ఎంపీకి రమణ మాదిగ సన్మానం

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్ 17 (వార్త):** ఆసియా పసిఫిక్ దేశాల పౌర విమానాశాఖామాత్యులు, సమైక్యకు చైర్మన్‌గా ఎన్నికైన భారతదేశ పౌర విమాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్సీ సెల్ విభాగం, చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ 2024 ఎన్నికల పరిశీలకులు సవల పురపు వెంకటరమణ మాదిగ సన్మానించారు. అతి చిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా వచ్చిన అవకాశంతో పాటు ఆసియా - పసిపిక్ దేశాల చైర్మన్‌గా వచ్చిన అవకాశం ఉపయోగించుకొని సమాఖ్య దేశాల మధ్యలో వాణిజ్య, వ్యాపారాలతో పాటు భారత దేశంతో పాటు ఈ సమాఖ్య దేశాలలో విమానాశ్రయాల అభివృద్ధికి, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు గానీ ఏదైనా అనుకోకుండా జరిగే సంఘటనలు జరిగినప్పుడు గానీ ఈ దేశాల మధ్య ఎటువంటి ఇబ్బందులు లేకుండా భారత దేశ మంత్రిగాను ముఖ్యమైన భూమిక పోషించే అవకాశం వచ్చిందన్నారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్‌కు అభినందనలు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్17 (వార్త):** ఆసియా-పసిఫిక్ మినిస్ట్రియల్ చైర్మన్‌గా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎన్నికైన సందర్భంగా మంగళవారం మంత్రిని సన్మానించి అభినందనలు తెలియజేశారు. మాజీ కౌన్సిలర్ తెలుకల శ్రీనివాస సాహు, జనసేన దాసరి రాజు, రెయ్య జానకిరామ్, 11వ వార్డు కౌన్సిలర్ ఆసి లీలా రాణీ, 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ళ దిలీప్ యాదవ్, పట్టణ కార్యదర్శి నందికి జానీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మోదీ పుట్టినరోజు వేడుకలు



**ఆమదాలవలస, సెప్టెంబరు17(వార్త):** భారతీయ జనతా పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ కార్యాలయంలో నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సూరపు నాయుడు కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతుందని, ఆర్థిక సైనిక వ్యాపార సామాజిక రంగాల్లో ఎంతో పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతిన గడ్డయ్య, గురుగుబెల్లి వెంకట్రావు, బొడ్డేపల్లి చిన్నబాబు, చింతాడ అప్పారావు, బూర్జ మండల అధ్యక్షుడు పిల్లా జగన్, తిర్లంగి శ్రీరంగారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత్రునివలసలో అన్నసంతర్పణ

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్ 17(వార్త):** శ్రీకాకుళం రూరల్ మండలం పాత్రునివలస గ్రామంలో వినాయక నవరాత్రుల సందర్భంగా మహా అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ హాజరై స్వయంగా అన్న ప్రసాదాలను భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## విద్యార్థులకు మాత్రల పంపిణీ


**వంగర, సెప్టెంబర్ 17(వార్త):** నులిపురుగులను నివారించే లక్ష్యంతో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జాతీయ డీవార్మింగ్ డే సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం పాఠశాల ఆరోగ్య పథకంలో భాగంగా మంగళవారం డీ వార్మింగ్ డే నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలను వయసుకు తగ్గ మోతాదు బట్టి తినిపించారు. ప్రతి పాఠశాలలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిహెచ్ జ్యోతి, దయాన పర్యవేక్షణలో అన్ని పాఠశాలలకు మాత్రలు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఎంపిడిఓ లోపింటి త్రినాథరావు, వంగర హై స్కూల్ హెచ్ ఎం.ఎం.రమణమ్మ గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఎ.ఎన్.ఎమ్ సాసుబిల్లి విశాలాక్షి, అంగన్వాడీలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మకు పూజలు

**బూర్జ, సెప్టెంబరు17(వార్త):** లాభాం గ్రామంలో విరాట్ విశ్వకర్మ జయంతి త్రిరాత్రి ఉత్సవాలను పెదగాడి దాలినాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ మొదటిరోజు పూజను ప్రారంభించారు. నిర్వాహకుడు దాలి నాయుడు మాట్లాడుతూ ఈ విశ్వం విశ్వకర్మచే సృష్టించబడిందని, దేవ శిల్పిగా పేరుగాంచిన విశ్వకర్మకు వారసులు విశ్వబ్రాహ్మణులు మాత్రమే అని అన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా త్రిరాత్రి వేడుకలను నిర్వహించ తలపెట్టామని అన్నారు. ఈ జయింతి వేడుకలకు మండలంలోని అన్ని గ్రామాల నుండి విశ్వ బ్రాహ్మణులను ఆహ్వానించామని తెలిపారు. ఈ మూడు రోజులు భక్తి శ్రద్ధలతో, ఉపవాస దీక్షతో పూజలు చేసి ఆఖరి రోజు శుక్రవారం కుంకుమ పూజలు, హెూమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం అనంతరం భక్తి శ్రద్ధలతో విగ్రహ నిమజ్జనం చేస్తామన్నారు. కార్యక్రమంలో సనారి విశ్వేశ్వర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కటకం రాజేశ్వరరావు ఆచారి, కార్యదర్శి సింహాద్రి రవీంద్ర ఆచారి, విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి



**హిరమండలం, సెప్టెంబరు 17 (వార్త):** న్యూబేరేజ్ సెంటర్ విశ్వకర్మ జయంతి మహెూత్సవ 10 వార్షికోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. మంగళ వారం విశ్వకర్మ విగ్రహం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 19 వరకు విశ్వకర్మ జయంతి ఉత్సవాలు నిర్వహించి, 20న నిమజ్జనం, అన్నదానం ఉంటుందన్నారు.

## నౌపడలో అన్నదానం

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 17 (వార్త):** మండలంలో నౌపడ గ్రామం ఇందిరా కాలనీలో వరసిద్ధి వినాయక నవరాత్రుల్లో భాగంగా మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాదాలు స్వీకరించిన భక్తులు మండపంలో ఏర్పాటు చేసిన ఖైరతాబాద్ భారీ గణేష్ విగ్రహాన్ని భక్తులు ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ బుధవారం గణపతిని ఊరేగించి నిమజ్జనం చేస్తామని తెలిపారు.

## వడ్డివాడ క్విజ్ పోటీలలో విజేతలు

వరసిద్ధి వినాయక చవితి మహెూత్సవ సందర్భంగా మండలంలోని వడ్డివాడ గ్రామంలో మంగళవారం జరిగినటువంటి డివిజనల్ స్థాయి క్విజ్ పోటీలలో ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ (కోటబొమ్మాళి) ప్రథమ స్థానంలో విజేతగా నిలిచింది. అలాగే విశ్వశాంతి పబ్లిక్ స్కూల్ (పోలాకి) ద్వితీయ స్థానంలోనూ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సంతబొమ్మాళి) తృతీయ స్థానంలో నిలిచాయి. ఈ పోటీలు స్వర్గీయ గూట్ల ఆదినారాయణరావు జ్ఞాపకార్థం జరిగాయి.

## అన్ని దానాలలో అన్నదానం గొప్పది

**గార, సెప్టెంబర్ 17 (వార్త):** రాధాకృష్ణపేటలో మహాగణపతి నవ రాత్రుల సందర్భంగా కమిటీ ప్రతనిధులు మంగళవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాధాకృష్ణపేట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వంగరలో పూడికతీత పనులు

**వంగర, సెప్టెంబర్17(వార్త):** వంగర గ్రామ పంచాయతీలో కాలు వల్లో పూడికతీత పనులు ముమ్మరంగా చేపడుతున్నట్టు సర్పంచ్ ప్రతినిధి కనగల పారినాయుడు, ఎంపిడిఓ లోపింటి త్రినాథరావు వెల్లడించారు. ముందుగా స్వచ్ఛ భారత్ సందర్భంగా వంగర హై స్కూల్ విద్యార్థులు, ఎంపిడిఓ త్రినాథరావు, వంగర హైస్కూల్ హెచ్ఎం. ముద్దాడ రమణమ్మ, తదితర మండల సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి, పీహెచ్సీ సిబ్బంది వంగరలో ర్యాలీ చేపట్టారు.

## 23న రట్టిలో పైలా చంద్రమ్మ వర్ధంతి

**మందస, సెప్టెంబరు 17 (వార్త):** కమ్యూనిస్టు యోధురాలు పైలా చంద్రమ్మ నాలుగవ వర్ధంతి ఈ నెల 23వ తేదీన మందస మండలం భేతాలపురం పంచాయతీ రట్టి గ్రామంలో నిర్వహిస్తున్నట్టు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు తెలిపారు. రట్టిలో జరిగిన కార్యక్రమంలో కామ్రేడ్ చంద్రమ్మ సభ యొక్క వివరాలతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి భీమారావు, భారత కార్మిక సంఘాల సమైక్య(ఐఎఫ్టియు) జిల్లా కన్వీనర్ వీరాస్వామి, పిన్నింటి దాలయ్య, మామిడి మహాలక్ష్మి, లండ వల్లభ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**ఇచ్ఛాపురం, సెప్టెంబర్17 (వార్త):** పట్టణంలోని వీకేపీ ఫంక్షన్ హాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు నాయకులు అందరు కేక్ కట్ చేసి, తరువాత హస్పిటల్ లో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. బీజేపీలోకి 10వ వార్డు నుండి వారణాసి చందు చేరారు. అతనికి జిల్లా కార్యదర్శి వి కె ప్రసాద్ పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మంగి లక్ష్మి, మార్కండేయ, గోపాల్, జోగారావు, నీలవేణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోదీ పేరిట పూజలు

**పాతపట్నం, సెప్టెంబర్ 17(వార్త):** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మంగళవారం నీలమణి దుర్గా అమ్మవారి ఆలయంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు దుక్క శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భోగం సమర్పించి భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

## పెద్దలక్ష్మీపురంలో...

పాతపట్నం మండలం పెద్దలక్ష్మీపురం గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో బిజెపి నాయకులు అన్నెపు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. అనంతరం స్వచ్ఛ భారత్ నిర్వహించి ఈ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం ఆధ్వర్యంలో..




పాతపట్నం మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ జన్మదిన వేడుకలను పాతపట్నం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు కార్యాలయంలో నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ ను కట్ చేసి ఐదు మండలాల బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం కోసం ధర్మం కోసం అలుపెరగని నాయకుడు విశ్వ గురువుగా పిలవబడే నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీలో విశేషంగా ప్రజలు సభ్యత్వం తీసుకోవాలని సిరిపురం కోరారు, అనంతరం పాతపట్నం మండల కేంద్రంలో ఆసుపత్రిలో రోగులకు మోడీ జన్మదినం సందర్భంగా పండ్లను పంచారు. ఆసుపత్రి ఆవరణంలో మోడీ పేరున మొక్కలను నాటారు. ఉత్కళాంధ్ర ఆరాధ్య దైవం నీలమణి దుర్గమ్మ ఆలయంలో నరేంద్ర మోడీ పేరుపైన అర్చన చేయించి ప్రత్యేక పూజలు సిరిపురం చేయించారు. హిరమండలం మండలంలో సత్యసాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లను పంచారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు తాడేలా భూపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు వి ప్రసాదరావు, కొత్తూరు మండల అధ్యక్షులు సిహెచ్ నరసింహామూర్తి, బూరాడ భాస్కరరావు, బడియాల బాబురావు, ఆసూరి ఉమామహేశ్వరరావు, హిరమండలం మండల అధ్యక్షులు ధర్మారావు, రవి వర్మ, సూర్యనారాయణ, పడాల షణ్ముఖరావు, ఐదు మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోమల నివారణకు డ్రోన్లతో పిచికారీ

**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 17 (వార్త):** కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళ వారం పురపాలక సంఘం పరిధిలోని మురుగు కాలువల అవుట్ లెట్ లలో నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వాను అరికట్టే మందును డ్రోన్ ద్వారా పిచికారీ చేశారు.. ఇందులో భాగంగా మున్సిపల్ కమీషనర్ రమేష్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా రెండు చోట్ల జి.ఐ.సి కాలనీలో అవుట్ లెట్ లో మరియు ఆర్టిఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న అవుట్ లెట్ లలో పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర, సచివాలయ వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు పాల్గొన్నారు. అలాగే సురంగి రాజా మైదానంలో స్వచ్ఛ తా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ రమేష్, 9వ వార్డ్ కౌన్సిలర్ బచ్చు జగన్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,మెప్మా సిబ్బంది, మార్నింగ్ వాకర్లతో కలసి పాల్గొని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్వయం సహాయక బృందాలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులి నిర్మూలన మాత్రలు పంపిణీ

**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 17 (వార్త):** డీ వార్మింగ్ డే సందర్భంగా టి బరంపురం అంగన్ వాడీ కేంద్రం లో ఎంపిపి బోర పుష్ప నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. అలాగే జ్ఞాన భారతి సీబీఎస్ఈ సీనియర్ సెకండరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ల ోజాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవ కార్యక్రమం లో భాగంగా మంగళవారం వైద్య, ఆరోగ్య సిబ్బంది పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండోస్ మాత్రలను వేశారు. జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి, సీఈవో జోహార్ ఖాన్ పరిరక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులందరికీ తప్పనిసరిగా ఈ మాత్రలు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని జోహార్ ఖాన్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలనా అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, పీఈటి కైలాస పండా తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**పలాస, సెప్టెంబర్ 17 (వార్త):** రెంటి కోట గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మంగళవారం నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలు, ఆరోగ్యం మనందరి బాధ్యత, పర్యావరణం కాపాడుట, మొక్కలు నాటుట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డి మెట్ట వైకుంఠ రావు, సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల. గోపాల్, మాజీ ఎంపీటీసీ ఒరియా మోహన్ రావు, సెక్రెటరీ సద్గుణరావు, పూర్ణ, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రీన్ అంబాసిడర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో విశ్వకర్మ పూజలు

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 17 (వార్త):** ఆదివిరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా మండల కేంద్రం సంతబొమ్మాళి బస్టాండ్ ఆవరణలో మంగళవారం విశ్వకర్మ పూజలు ప్రారంభం అయ్యాయి. సంతబొమ్మాళి మండలం విశ్వ కర్మ, విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో మొదటి రోజు స్వామి వారు విగ్రహం గ్రామ ప్రదక్షిణతో ప్రారంభమై గణపతి పూజ, అఖండ దీపారాధన, పుణ్యాహవచనం రాక్షభందనం, మహా మండపారాధన కార్యక్రమాలు జరిగాయి. అలాగే రెండో రోజు బుధవారం హెూమం పూజలు జరుగుతాయని, చివరి రోజున కుంకుమ పూజలు, పూర్ణ హుతి, హెూమం, అన్నసమారాధన కార్యక్రమం జరుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకట రమణ, చలపాకు జగ్గారావు, లక్కోజు జయరాం, చిరంజీవి, చలపాకు రామారావు, కురుమోజు వెంకటరమణ, అనుపోజు వెంకటరమణ, రాజు, పట్నాన సత్యం, చిన్నారావు, గన్నవరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే బగ్గు

**జలుమూరు, సెప్టెంబరు 17 (వార్త):** లింగాలవలస గ్రామంలో చేపట్టిన విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో భాగంగా నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మంగళవారం పాల్గొని విశ్వకర్మకు పూజలు చేశారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం ఎంతో ఆనందదాయకమని గ్రామాలలో ఇటువంటి చక్కటి వాతావరణం రావాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఘనంగా విశ్వకర్మ పూజలు

**పాతపట్నం, సెప్టెంబర్ 17(వార్త):** స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని టింబర్ డిపో ఆవరణలో మంగళవారం విశ్వకర్మ భగవాన్ పూజ మహెూత్సవాలు పాతపట్నం మండల విశ్వబ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. పాతపట్నం నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు కొత్తపల్లి రవిబాబు ఆచారి, సంఘం సభ్యులు పొట్నూరు ఉపేంద్ర ఆచారి, చలపతి ఆచారి, సురేష్ ఆచారి, ధమర సింగి కామరాజు ఆచారి,శంకర్ ఆచారి, గానుగల క్రీష్ణారావు ఆచారి, రాయల పాపారావు ఆచారి, తాళాభక్తుల వెంకటరమణ ఆచారి, లక్కోజి క్రిష్ణారావు ఆచారి, గానుగల రాజారావు ఆచారి, గేడ్డాపు ఈశ్వరరావు ఆచారి తదితరులు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413